




కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా కొత్తపల్లి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, నాయకులు



చేగుర్తిలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా నినదిస్తున్న గంగుల ప్రదీప్, సర్పంచ్ చామనపల్లి అరుణ, రాజయ్య

# గంగుల గెలుపే లక్ష్యంగా ప్రచారం

- ఇంటింటికీ బీఆర్ఎస్ నాయకులు
- గడపగడపకూ మ్యానిఫెస్టోపై వివరణ
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- చేగుర్తిలో గంగుల ప్రదీప్ ప్రచారం

కొత్తపల్లి, నవంబర్ 13: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మంత్రి గంగుల కమలాకర్ గెలుపే లక్ష్యంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, అభిమానులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు పట్టణంలోని 48, 49, 50వ బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌తో పాటు కొత్తపల్లి పట్టణంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గున్నాల రమేశ్, మానుపాటి వేణుగోపాల్, పొన్నం శ్రీనివాస్ , పద్మ పాల్గొన్నారు. అలాగే మండలంలోని మల్కాపూర్‌లో నియోజకవర్గ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, యూత్ గ్రామ అధ్యక్షుడు కొక్కు భరత్ ఆధ్వర్యంలో గ్రామంలోని 35వ బూత్‌లో గడపగడపకూ ప్రచారం చేశారు. గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధే ఆయనకు నాలుగోసారి విజయం అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీకే యూత్ అధ్యక్షుడు గొల్లపెల్లి అరుణ్, పల్లాటి నవీన్, కూన అంకూస్, నవీన్, బత్తిని విక్రం, నగేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, నవంబర్13: జీకే యూత్ గౌరవ అధ్యక్షుడు గంగుల ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో గంగుల కమలాకర్ గెలుపే లక్ష్యంగా సర్పంచ్ చామనపల్లి అరుణ, రాజయ్య, గ్రామ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గంగుల కమలాకర్‌ను గెలిపించాలని గంగుల ప్రదీప్ కుమార్ కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యుడు, బీఆర్ఎస్ అధ్యక్షుడు గాండ్ల కొమురయ్య, ఆలయ చైర్మన్ నేరెళ్ల అశోక్ పాల్గొన్నారు. కాగా చెర్లభూత్కూర్‌లో పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నెరెళ్ల శ్రీనివాస్, దుర్శేడ్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి అధ్వర్యంలో, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్షయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

### గంగుల గెలువాలని ఆలయంలో పూజలు

కార్పొరేషన్, నవంబర్ 13: కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ నాలుగో సారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలువాలని నగరంలోని 3వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సోమవారం కిసాన్‌నగర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ డివిజన్ నుంచి గంగులకు భారీ మెజార్టీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపతి అశోక్, మారముళ్ల సాంబయ్య, గడ్డం వీరేందర్, శంకర్, సాయికృష్ణ, సాంబరాజు, లావణ్య, సుల్తాన, దరిపెల్లి అంజయ్య, జల్లి కోటేశ్వర్, రామంచ సతీశ్, దండు మధు, సావనపెల్లి శ్రీనివాస్, సావనపెల్లి నారాయణ, ముదుంపెల్లి ఆంజనేయులు, సారంపెల్లి రమేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ మద్దతు

కలెక్టరేట్, నవంబర్ 13: శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ మద్దతు ప్రకటించింది. ఈమేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలికోట సత్యనారాయణచారి సోమవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు. స్వపరిపాలనలో గోల్డ్ అప్రైజర్స్ పరిస్థితులు మెరుగుపడ్డాయని హర్షం వ్యక్తం చేశారు. 2014కు ముందు తక్కువ కమీషన్ మాత్రమే అందజేసిన బ్యాంకులు, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో కమీషన్ శాతం పెంచడంతో తమ ఇబ్బందులు తీరాయన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, గోల్డ్ అప్రైజర్స్‌కు ఉజ్వల భవిష్యత్తు అందిస్తాడనే భావనతో తమ సంఘం ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు స్వచ్ఛందంగా కృషి చేస్తున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోల్డ్ అప్రైజర్స్ జిల్లా శాఖలకు ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పలు బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న గోల్డ్ అప్రైజర్స్ బీఆర్ఎస్‌కు మద్దతు నివ్వాలని పిలుపునిచ్చారు.

### పార్టీలో చేరిన సిల్ల కుమార్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 13: అల్గునూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఇందులో భాగంగా 8వ డివిజన్ అల్గునూర్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు సిల్ల కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి స్వామిరెడ్డి, జాప రవీందర్‌రెడ్డి, రాఘవరెడ్డి, కంది రాంచంద్రారెడ్డి, ముదిరాజ్ సంఘం తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు సిల్ల పరశురాం, నాయకులు సిరిసిల్ల అంజయ్య, దానవేణి రాజు, జాప లక్ష్మారెడ్డి, సల్ల మహేందర్, లంక రవి, జీకే ఉపాధ్యక్షుడు తాటికొండ రవి, దీపక్, చిల్ల రాయమల్లు పాల్గొన్నారు.



గంగుల కమలాకర్‌ను గెలిపించాలని పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న 3వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు



కమాన్‌చౌరస్తా: బీఆర్ఎస్‌లో చేరుతున్న 8వ డివిజన్ అల్గునూర్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు సిల్ల కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల

కార్పొరేషన్, నవంబర్ 13: రాష్ట్రంలో పదేండ్లల్లో బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శనీయంగా ఉన్నాయని, అభివృద్ధిలో ముందంజలో ఉన్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని అ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అభ్యర్థించారు. ఆదివారం కరీంనగర్ పట్టణ రెగ్జిన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్, పారా మెడికల్ అసోసియేషన్ బాధ్యుల ఆత్మీయ సమ్మేళనం ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో మంత్రి గంగుల నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడారు. తొమ్మిందేండ్లల్లో కరీంనగర్‌లో శాంతిభద్రతల సమస్య తలెత్తలేదని అందుకు కారణం సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజల మధ్య వైషమ్యాలు రగిలించి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఎంఐఎం నాయకుడు గులాం అహ్మద్ మాట్లాడారు. 70 ఏండ్లల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాయితీ రుణాల రంగాల్లో ముస్లింలకు న్యాయం జరగలేదని, కానీ బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలతో సమానంగా న్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్న ఎంఐఎం అధిష్టానం నిర్ణయం ఆదేశానుసారం కరీంనగర్‌లో గంగులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ హమ్జద్ అలీ, పారామెడికల్ యూనియన్ అధ్యక్షుడు వసీం, రెగ్జిన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ బాధ్యుడు జహంగీర్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ రెగ్జిన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్, పారామెడికల్ అసోసియేషన్ల సమావేశంలో పాల్గొన్న మంత్రి గంగుల

## ముగిసిన నామినేషన్ల పరిశీలన

- 4 నియోజకవర్గాల్లో 20 తిరస్కరణ
- నిలిచిన మరో 89 మంది నామినేషన్లు
- నేటి నుంచి ఉప సంహరణలు

కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. 20 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 89 నామినేషన్లను ఆమోదించారు. అత్యధికంగా కరీంనగర్‌లో 7, మానకొడూర్‌లో మరో 7, హుజూరాబాద్‌లో 5, చొప్పదండిలో కేవలం ఒక నామినేషన్ మాత్రమే వివిధ కారణాలతో తిరస్కరించినట్లు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 38 మంది ఒక్కొక్కరు రెండు, మూడు సెట్ల చొప్పున మొత్తం 58 నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం జరిగిన పరిశీలనలో ఏడుగురి నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. మిగతా 31 మంది నామినేషన్లను ఆర్వోలు ఆమోదించారు.
- మానకొండూర్ నియోజకవర్గంలో 20 మంది అభ్యర్థులు 42 నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ఏడుగురి నామినేషన్లను వివిధ కారణాలతో ఆర్వో తిరస్కరించారు.13 మంది నామినేషన్లను ఆమోదించారు.
- చొప్పదండి నియోజకవర్గంలో 18 మంది 37 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇందులో ఒక్కరి నామినేషన్ మాత్రమే తిరస్కరణకు గురికాగా మిగతా 17 మంది నామినేషన్లను ఆర్వో ఆమోదించారు.
- హుజూరాబాద్‌లో 33 మంది 62 నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా ఐదుగురికి సంబంధించిన నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. మిగిలిన 28 మంది నామినేషన్లను ఆర్వో ఆమోదించారు. ప్రముఖ రాజకీయ పార్టీల నుంచి దాఖలైన నామినేషన్లు తిరస్కరణకు గురికాలేదు. గుర్తింపు లేని రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా దాఖలు చేసిన నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. కాగా రేపటి నుంచి ఈనెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. తమ నామినేషన్లను ఉపసంహరించుకునేవారు ఎవరు, ఎన్నికల బరిలో నిలిచేది ఎవరనేది బుధవారం సా యంత్రం వరకు తేలనుంది.

## ఘనంగా దీపావళి వేడుకలు

- శ్మశానాల్లోనూ సంబురాలు
- హాజరైన కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల



నగరంలోని కార్ఖానాగడ్డలో దళితులతో కలిసి శ్మశానవాటికల్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గంగుల

కమాన్‌చౌరస్తా/కార్పొరేషన్, నవంబర్ 13 : జిల్లా వ్యాప్తంగా దీపావళి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ క్రమంలో పలు దుకాణాలు, కార్యాలయాల్లో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. మేయర్ వై సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ తమ కార్యాలయాల్లో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. నగరంలోని బీట్ మార్కెట్ పక్కన సమాధుల్లో ప్రజలు పెద్దలకు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి పటాకులు కాల్చారు. కార్ఖానగడ్డ శ్మశాన వాటికలో దీపావళి పండుగను పురస్కరించుకుని నిర్వహించే సమాధుల పండుగకు బీఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ వై సునీల్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడారు. కరీంనగర్‌లో ఆరు దశాబ్దాలకుపైగా శ్మశానంలోనే దీపావళి పండుగను జరుపుకునే సంప్రదాయం కొనసాగుతున్నదన్నారు. అలాగే, కాశ్మీరగడ్డ, ఆదర్శనగర్, సవరన్‌స్ట్రీట్, అల్గునూర్ డ్యాం వద్ద గల సమాధుల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ గంట కళ్యాణి. శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్, కంసాల శ్రీనివాస్, ఎదుళ్ల రాజశేఖర్, కుర్ర తిరుపతి, నక్క పద్మ, కృష్ణ, ఎడ్ల అశోక్, మెండి శ్రీలతాచంద్రశేఖర్, తదితరులు ఉన్నారు. అల్గునూర్‌లో మా ల సంఘం నాయకులు దాసం శ్రీధర్, దాసం నాగేంద్రం, గూడ కనకయ్య, గంజి సంజీవ్, రౌ తు రవికుమార్, దొగ్గల నాగరాజు, దాసం ప్రేమ్‌కుమార్, గట్టేపల్లి దిలీప్‌కుమార్, గట్టేపల్లి దీపక్ కుమార్, ఆంజనేయులు, దాసం రమేశ్, గంట కరుణాసాగర్, బందెల భాస్కర్, జక్కుల చంద్ర వికాస్, జక్కుల రవి, జక్కుల చంద్రయ్య, కునమల్ల కనకయ్య, సతీశ్, మాసం అనిల్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉన్నారు.